



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం, 10 మే 2024 పేజీలు : 4


## ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

- పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే తమ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవిఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాల్ నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల పట్ల అధికారులకు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,డిఎస్పీలు రెహమాన్, చంద్ర భాను, సతీష్ కుమార్, రవీందర్ రెడ్డి మరియు సీఐలు, ఎస్సైలతో పాటు రూట్ మొబైల్స్ ఇంచార్జ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నా గెలుపు ముదిరాజుల అభివృద్ధికి మలుపు..

ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** తనను గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కోణార్క్ హెూటల్ లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నామ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు. కేసీఆర్ బీసీ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండో సారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధు , ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు , కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

2లో..

### కవితను గెలిపించాలి..

## కాంగ్రెస్‌ను ఓడించాలి

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.



అలవి గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయలేక తెలంగాణ ప్రజలను మోసగిస్తోందని బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.గురు వారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాలోతు కవితను గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. జగదాంబ థియేటర్ నుండి ఎన్టీఆర్ కూడలి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా గల వ్యాపారవేత్తలను,చిరు,వీధి వ్యాపారస్తులను, ప్రజలను కలసి,ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కవితను గెలిపించాలని కోరారు.వీధి వ్యాపార స్తులతో మమేకమై 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు-వంద రోజుల కాంగ్రెస్ పాలనలో గల వ్యత్యాసాలను వివరించారు.

ములుగు/నూగూరు వెంకటాపురం/ అక్షరం న్యూస్



### మొక్కజొన్న పొలం వద్ద

## అగ్ని ప్రమాదం..

- రైతు మృతి
- రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

2లో

# కవితను గెలిపించాలి.. కాంగ్రెస్‌ను ఓడించాలి





(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్స రాలలో కరెంటు కోతలు లేవన్నారు.సాగునీరు, తాగునీరు కష్టాలు దరిచేర లేదన్నారు.కళ్యాణ లక్ష్మి,వృద్ధాప్య పింఛన్లు,రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాయని గుర్తు చేశారు.మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు.సాగునీరు లేక పంటలు ఎండిపోయి అన్నదాత దివాలా తీశాడు అన్నారు.తాగునీరు అందని పరిస్థితి గ్రామాల్లో ఉందన్నారు.నేటికీ రైతుబంధు అందక రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు.వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇవ్వలేద న్నారు.ఎన్నికల్లో చేసిన హామీలను అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓడించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవితను గెలిపించాలని పిలుపునిచ్చారు.హోదాను మరచి రేగా కాంతారావు సామాన్య కార్యకర్తలా ప్రజలను ఆప్యాయతతో పలకరించిన తీరుకు అనూహ్య స్పందన ప్రజల నుండి లభించడం విశేషం.ఈ కార్యక్రమంలో వెంకటాపురం,వాజేడు మండల అధ్యక్షులు గంప రాంబాబు,కృష్ణారెడ్డి, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్,సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి,దర్రా దామోదర్,ముదుంబా శ్రీనివాస్,వేల్పురి లక్ష్మీనారాయణ,జాగర శాంతమూర్తి యాదవ్, మహిళ అధ్యక్షురాలు పెన్మత్స మాధురి,చిట్టెం రవి,జాగర శివాజీ,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్‌కు వెళ్లేవారు దైవభక్తిని మీ నినాదంగా మార్చుకోండి

**- తొలి హజ్ యాత్రికుల కాన్వాయ్ ను జెండా ఊపి ప్రారంభింన జె.ఐ.హెచ్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలీద్ ముబష్షిరుల్ జఫర్**



హైదరాబాద్ /నాంపల్లి /మే.09 /అక్షరం న్యూస్ : హజ్ కు వెళ్లేవారు దైవభక్తిని మీ నినాదంగా మార్చుకోండని జమాఅతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలీద్ ముబష్షిరుల్ జఫర్ పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణకు చెందిన 283 మంది హజ్ యాత్రికుల తొలి కాన్వాయ్ హజ్ హౌస్ నుంచి బయలుదేరింది. తొలి హజ్ యాత్రికుల కాన్వాయ్ ను జెండా ఊపి ప్రారంభించిన జె.ఐ.హెచ్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలీద్ ముబష్షిరుల్ జఫర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారు ఎంతో అదృష్టవంతులని, హజ్ సమయంలో ఏమేం చేయాలో వివరంగా చెప్పారు. దైవభక్తిని మీ నినాదంగా మార్చుకోండని అన్నారు. హజ్ సమయంలో వచ్చే కష్టాలలో సహనం వహించాలని విజ్ఞప్తి చేశారు. హజ్ యాత్రికులకు ఈ పవిత్ర దినాలు చాలా విలువైనవని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి క్షణాన్ని విలువైనదిగా భావించాలని, పనికిరాని, అర్థంలేని కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎందుకంటే అలాంటి క్షణాలు జీవితంలో మళ్లీ మళ్లీ రావని హితవు పలికారు. పవిత్ర యాత్రలో భాగంగా హాజీలు మదీనాకు కూడా ప్రయాణిస్తారని, ఆ పవిత్ర నగరంతో మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లేల్లాహు అలైహి వసల్లం) కు అవినాభావ సంబంధం ఉందని, కావున యాత్రికులు తమ జీవితంలోని ప్రతి అంశాన్ని మహా ప్రవక్తను అనుసరించడానికి నిబద్ధతతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ..

**- మూడోవ సారి అధికారంలోకి వస్తే దేశంలో ఆశాంతి ...**

**- ఎన్నికల ప్రచారంలో వై.విక్రమ్**



**ఖమ్మం/ తల్లాడ మే 9 (అక్షరంన్యూస్):** భారత దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని, మూడోవ సారి అధికారంలోకి వస్తే దేశంలో ఆశాంతి వచ్చి అవకాశం ఉంది అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పేర్కొన్నారు. గురువారం పిఆర్ టియు ఆఫీస్ రోడ్ లో సిపిఎం పార్టీ బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ విజయాన్ని కాంక్షిస్తూ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే ఖమ్మం జిల్లా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆర్ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఖమ్మం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులు జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని పార్లమెంటు కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు డి నాగరాజు, రామారావు, పి నాగేశ్వరరావు, ఎస్ కె షఫీ, మల్లికార్జున్ రెడ్డి, ఎస్కె చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పొలం వద్ద అగ్ని ప్రమాదం..

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /చెన్నారావుపేట మండలం/ మే 9 అక్షరం న్యూస్:** పాపయ్యపేట గ్రామంలోని లి"అల్లంనేని పాపారావు"లి రైతు తన మొక్కజొన్న పొలం వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి అతను మరణించడం జరిగింది.. విషయం తెలిసిన వెంటనే మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన రైతు భౌతికకాయాన్ని సందర్శించి అతని కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## నామాను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

**- మాజీ సర్పంచ్ శీలం కోటరెడ్డిదగడప గడపగడపకు**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం..**



**ఖమ్మం/ తల్లాడ మే 9 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నామ నాగేశ్వరావు గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం చేస్తూ రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని మన హక్కులకు పోరాడే ఏకైక వ్యక్తి నామా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కోడూరు కృష్ణారావు, వార్డు సభ్యులు కోడూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి కడియం శ్రీహరికి బుద్ధి చెప్పాలి

**- మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) మే 9:** అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలవె హైందని, కాంగ్రెస్ తో పాటు బీజేపీ ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టి లోకసభ ఎన్నికలలో కడియం శ్రీహరితో పాటు అరూరి రమేష్ కు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో వరంగల్ లోకసభ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం గురువారం నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో తాటికొండ రాజయ్య మాట్లాడారు. వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతూ. డబ్బు, పదవులకు అమ్ముడుపోయిన మోసకారి టక్కరి దొంగ కడియం శ్రీహరి అని. వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం శ్రీహరి కుతూరు కడియం కావ్యను ఓడించి... కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయాలని పార్టీ కార్యకర్తలకుపిలుపునిచ్చారు, కడియం రాజకీయ సమాధితోనే నియోజకవర్గానికి పట్టిన పీడ పోతుందన్నరు, వరంగల్ లోకసభ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం కార్యకర్తలు అంకితభావంతోకృషి చేయాల్సిన అవసరం ఉందన్నారుకార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్,మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్,నాయకులు ము సిపట్ల విజయ్, గవ్వాని నాగేశ్వర్, గుండె జోసెఫ్,మేకల మురళి,గుడా కిరణ్ కుమార్,మద్దపల్లి సునీత,మహమ్మద్ రంజాన్, దొనికల రమాదేవి, తిప్పారపు రమ్య,అన్వేష్, వీరస్వామి,కొడిదేటి శంకర్, ముప్పిడి శ్రీనివాస్,తిప్పారపు మమత, కావటి యాదగిరి, నూనె ముంతల యాకస్వామి, సాంబ, దేవునూరిమల్లయ్య, జోగు శ్రీకాంత్, మధు, మహమ్మద్ రహీం పాషా, మహమ్మద్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మొదలైన వ్యతిరేకత



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/మే 9 అక్షరంన్యూస్ఫ** నర్సంపేట నియోజకవర్గం,ఖానాపురం మండలంలోని అశోక నగర్ గ్రామంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ గూగులోతు రామస్వామి నాయక్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.- అమలు కానీ హామీలను చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిద్ది కాంగ్రెసు, కావున అందరు దీనినీ గమనించి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 09 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ నాయకులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ చేతు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ధాన్యం తరలింపుకు సరిపడా వాహనాలను సిద్ధం చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే - 09 అక్షరం న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,63,069 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, వీటిలో 1,61,539 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల ధాన్యం, రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే వాళ్లకే అవకాశం ఇయ్యాలే

**-ఓట్ల కోసం మళ్లా గవే పథకాలను చెప్తాండు**
**-అధికారం కోసం అబద్దాలతో మోసం చేస్తరు**
**-ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్ అనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలనే మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం అమలుచేస్తామని చెప్తున్నారని కమాన్‌పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా గురువారం రామగిరి మండలం సుందిళ్ల, చందనాపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి కూలీలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలుకు సాధ్యం కాని పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెసోళ్లు చూస్తున్నారని, పాత పథకాలనే చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అని, అబద్దాలతో అధికారంలోకి రావడం వాళ్లకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఎన్ని పథకాలు అమలు చేశారో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కేవలం అధికారం, పదవుల కోసమే కాంగ్రెసోళ్లు ఆరాటపడుతుంటారని, రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలను కేంద్రంలో అదికారంలోకి వచ్చాక ఎలా చేస్తారని ప్రజలు గమనించాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ ఏనాడు ప్రజలకు కష్టాలు రాకుండా పరిపాలన అందించారని, ప్రజాసంక్షేమం కోరుకున్నారే తప్ప ఏనాడు అధికారం కోసం ఆరాటపడలేదన్నారు. ప్రతిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకుడు ఎంపీగా ఉండాలని, అలా మన వాళ్లు ఉంటే ప్రభుత్వం మెడలు వంచైనా పథకాలు అమలు చేసుకునే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు. కార్మిక నాయకుడిగా ఇటు కార్మికులు, అటు పేద వర్గాల కష్టాలు తెలిసిన నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని,కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించి మాట తప్పిన కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు కుమార్ యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, ఇబ్రహీం, పుల్లెల కిరణ్, గాజుల ప్రసాద్, దామెరా శ్రీనివాస్, గోపాల్ రావు, శ్రావణ్, సమ్మయ్య, బోగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు న్యాయం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి రూరల్ మే 9 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల,పెద్దబొంకూర్,చీకురాయి ,రాంపల్లి, ముత్తారం,గౌరెడ్డిపేట గ్రామాలల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13వ తేదీన ఇవిఎం మిషన్ లొని 3వ సీరియల్ నంబర్ పై ఉన్న హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని గత పాలకులు అభివృద్ధిని మరిచి తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రుల తో పాటు ఎమ్మెల్యేల మందరం కృషి చేస్తున్నామన్నారు..ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో తెలంగాణ గళం విప్పేది బీఆర్ఎస్ పార్టీకే సాధ్యం

**- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తి లతా గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 09 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ అంటేనే మోసం, ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తి లతా గౌడ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోరుతూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీల అసత్య ప్రచారంతో గద్దెనెక్కి ప్రజలను నిండా ముంచిందని అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధిలో సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసి మళ్లీ ఓట్ల సమయంలో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్, చెన్నాడి నర్సింహారెడ్డి, దుంబాల సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపిద్దాం

**- రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ రామగుండం ఎమ్మెల్యే**



**జ్యోతి నగర్ మే 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం శాసనసభ్య లు మక్కాన్సింగ్ గోదావరిఖనిలో మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్ పర్సన్ గడమల్ల వరలక్ష్మి న్యాయవాది ఆఫీసుకు వెళ్లి మహిళా కార్యకర్తలను తన ఎమ్మెల్యే గెలుపులో చాలా బాగా పనిచేశారని అభినందించారు. అదే మాదిరిగా ఈసారి మీరంతా కష్టపడి పనిచేసి నాకన్నా ఎక్కువ మెజారిటీ గడ్డం వంశీకృష్ణకు ఇద్దామని అన్నారు. లౌకిక భారతదేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ ని ప్రధానినీ చేయడం కోసం జరిగే ఎన్నికలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేయాలని గడమల్ల వరలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు.. ఈ సందర్భంగా గడమల్ల వరలక్ష్మి మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నమాట నాకు వేద మంత్రం లాంటిదని తప్పకుండా పాటిస్తామని ఈ సందర్భంగా శాలువా కప్పి స్వీట్ తినిపించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతలరాజేష్. ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి. పాతిపెల్లిఎల్లయ్య. కార్పొరేటర్ ముస్తఫా. బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్. రామిళ్ళ అమృత. కాల్వ గౌరీదేవి. ఐల పావని. రామిల్ల శ్యామల. తాండ్ర రాజమణి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ప్రతి రైతుకు రక్ష

**- కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి**




**పెద్దపల్లి రూరల్ మే 9 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం- రామగిరిఖిల్లా మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం- రామగిరిఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 8001804016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే. వి.కే సిబ్బంది రుద్రా వినాయక్ (ల్యాబ్ టెక్నేషన్), శ్వేత (బ్రాహ్మణపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి),గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మోసపోతే గోసపడతాం...



ఎన్నికల ప్రచారంలో..మాజీ ఎమ్మెల్యే దాసరి

**ఓదెల/ పెద్దపల్లి మే. 09 (అక్షరం న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి న్నారు, గురువారం ఓదెల మండలం గుండ్లపల్లి, కనగర్తి,మడక, శానగొండ మరియు గుంపుల గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు...బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు...బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారన్నారు గ్యారంటీల పేరు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ జీల తిరుపతి, మాజీ సింగిల్ విండో మాజీ ఛైర్మెన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ ఎంపీటీసీ లు ఆరెల్లి సరోజన – మొండయ్య,నోముల పద్మావతి – ఇంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి,తిప్పారపు చిరంజీవి,ఉప్పుల సంపత్,గుంటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కొట్టె మహేందర్, రావుల స్వామి, గొర్ల కుమార్, మద్ది శ్రీనివాస్, రంగు రాజు,నాయకులు రాయిల్ల రాజేశం, కృష్ణారెడ్డి,వేల్పుల సది , చదువు శ్రీనివాస్ రెడ్డి,పులుగు నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,బుచ్చిరెడ్డి, దాసరి కుమార్, మాజీ ఉప సర్పంచ్ గాండ్ల ఐలయ్య, పోచమల్లు, పిట్టల సారయ్య, రాపోలు తిరుపతి, బండ రాజు, మద్దికుంట తిరుపతి, ఎండి ఖలీల్, జంగోని వెంకటేష్, ఆవుల రవీందర్, నరసింహా రెడ్డి, జగదీశ్వర్, రంగు రంజిత్, వేపూరి శ్రీనివాస్,రాజు, సది,పత్తి సుధాకర్ రెడ్డి, అశోక్, పెరుమాండ్ల రాజు, జీల రమేష్,బొమ్మక నరేష్,బొమ్మ ప్రభాకర్, ఇనుముల గణేష్, గంధం వినోద్, గంధం బుచ్చయ్య, బొమ్మక ప్రభాకర్, శివాజీ, విక్రమ్, లింగయ్య, సాగర్ల లింగయ్య,బొమ్మక ప్రభాకర్,సంపత్ ,బిపాషా,నరేష్, కేశవరెడ్డి, రాజకొమురయ్య, శ్రీధర్, గణేష్,గాదం గిరిబాబు,శ్యామల శంకర్, హైదరెల్లి,కొయ్యడ వెంకటమల్లు ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## బిజెపికి ఓటు వేసి పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని గెలిపించండి



**పెద్దపల్లి టౌన్ మే 09 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణం లోని సుభాష్ నగర్ లో భారతీయ జనతా పార్టీ కూడలి మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షుడు కావేటీ రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం తన వయసును సైతం లెక్క చేయకుండా రోజుకు 18 గంటలు పనిచేస్తూ దేశమే నా కుటుంబం అనుకొని మనకోసం మన పిల్లల భవిష్యత్ కోసం తపన పడుతున్న నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గొమాస శ్రీనివాస్ ని గెలిపించి మూడవ సారి మోడీని ప్రధాన మంత్రిని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ప్రపంచ దేశాలు సైతం మోడీ ముందు తలవంచుకునేలా భారత దేశాన్ని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తున్నందుకు దేశ ప్రజలు అందరికి సమాన ఫలాలు అందేవిధంగా చేస్తున్న ప్రధాని మోడీకి మద్దతు తెలుపాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యదర్శి పెంజర్ల రాకేష్ బూత్ అధ్యక్షులు మోడీ సతీష్ సొల్లూరి మణికంఠ శక్తి కేంద్రం ఇంచార్జి గుడ్ల సతీష్ ఉప్పు కిరణ్ సోడా బాబు పిట్ట భాస్కర్ పిట్ట వినయ్ నక్క శ్రీను మదుకరణ్ గుండేటి సంజీవ్ బొడ్డుపల్లి కుమారస్వామి బోడ్డుపల్లి సంపత్ గాదసి సతీష్ పాంపాటి శ్రీకాంత్ ఉనుకొండ విష్ణు పెద్దఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 09 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాటన్ సత్యం ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపెల్లి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం షాపింగ్ కాంప్లెక్స్ లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలిపి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మాజీ ఎంపీపీ కొరకోప్పుల నీరజ, మహిళా పట్టణ అధ్యక్షురాలు ఉమాదేవి, ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఉడుత శంకర్, నవీన్, ప్రవీణ్, తరంగిణి, రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 09 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పోలింగ్ బూతులను గురువారం తహశీల్దార్ కే.కనకయ్య, ఎంపీడీవో టి.విజయ్ కుమార్, ఎంపీఓ కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కే.కనకయ్య మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా వివిధ గ్రామాలకు సంబంధించిన పోలింగ్ బూతులను సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో మల్లాపూర్ పంచాయతీ కార్యదర్శి పద్మ, బిఎల్ఓ అంజయ్య, లక్ష్మీ పద్మ పాల్గొన్నారు.